

కుక్కల దాడి

నలుగురికి తీవ్ర గాయాలు



ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల బజారు వీధిలో వీధి కుక్కల దాడిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం సదుం ఆసుపత్రికి తరలించినట్లు సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల మధ్య ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారిని వెంటాడి వీధి కుక్కలు కాళ్లపై కరిచి తీవ్రంగా గాయ పరిచాయి. కొత్తూరుకు చెందిన గణేష్ (23) బుంగావారిపల్లెకు చెందిన గంగాధర్ (34), సోమలకు చెందిన దేవాన్ష్ (మూడున్నర సంవత్సరం) షేక్ హసన్ (19)పై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి. రోడ్డుపై నడిచి వెళుతున్న వారిని సైం కరిచినట్లు సమాచారం. మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి, పుంగనూరు మార్గం బస్టాండ్ నుండి నంజంపేట మార్గంలో రోడ్డు పక్కనే విచ్చలవిడిగా చికెన్, మటన్ సెంటర్లు ఉండడం కారణంగా వీధి కుక్కలు నిత్యం అక్కడే ఉంటూ రోడ్డుపై వెళ్లే చిన్నారులను, వృద్ధులను ద్విచక్ర వాహన చోదకులపై దాడి చేసి గాయ పరుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పంచాయతీ వారు కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ముఖ్యంగా చికెన్ మటన్ విక్రయ దుకాణాలను గ్రామానికి దూరంగా నిర్వహించుకునే విధంగా పంచాయతీలో తీర్మానం చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కులగణన సమగ్ర సామాజిక సర్వేగా చేపట్టాలి

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి
బాలల సంఘాల కార్యక్రమాలపై కేంద్రీకరణ
తిరుపతిలో రెండోరోజు రాష్ట్ర కమిటీ సమావేశాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో,తిరుపతి సిటి

కులగణన సమగ్ర సామాజిక సర్వేగా చేపట్టాలని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి అన్నారు. కులగణన కేవలం బీహార్ ఎన్నికలను దష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రకటించిందన్న భావన ప్రజల్లో ఉందని, కేంద్రం కులగణన చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం దీనిని బలపరుస్తోందని తెలిపారు. కులగణన సమగ్ర సామాజిక సర్వేగా చేపట్టాలని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని డిమాండు చేశారు. రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సిపిఎం దీనిపై చర్చ లేవనెత్తనుందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు 8-10 తేదీల్లో తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎంఎ బేబి మాట్లాడుతూ తీవ్రవాదం అంతానికి, పెహల్గాం హంతకులను అప్పజెప్పడానికి పాకిస్తాన్ పై వివిధ వేదికల ద్వారా వత్తిడి తీసుకురావాలని అన్నారు.

తమిళనాడు మదురైలో నిర్వహించిన 24వ మహాసభల్లో తాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని, అనంతరం దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల్లో పార్టీ. 'నాయకులను కలుసుకుని వారితో స్థానిక విషయాలపై చర్చిస్తూ పర్యటిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించానని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు తిరుపతికి వచ్చానని తెలిపారు. 24వ పార్టీ అఖిలభారత సమావేశాల్లో దేశ అభివద్ధికి, సమైక్యతకు, సమగ్రతకు ముప్పు కలిగించేలా పెచ్చరిల్లుతున్న మతతత్వ శక్తులను ఎదుర్కొనే ప్రధాన లక్ష్యంతో సిపిఎం పోరాటాలు చేయాలని తీర్మానించి నట్లు తెలిపారు. గ్రామీణ పేదలు, పట్టణ పేదలు, రైతులు, కార్మికులు, దళితులు, ఆదివాసీలు అన్ని వర్గాలను చైతన్య పరిచేలా ఉద్యమిస్తామని చెప్పారు. ప్రస్తుతం బాలల మీద గణనీయమైన మతతత్వ పోకడలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని చైతన్య పరిచేందుకు బాలల సంఘాల కార్యక్రమాలపై కూడా కేంద్రీకరించి పని చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.



ఎంఎ బేబిని కలిసి చిరు సత్కారం అందించిన విశ్వనాథరెడ్డి, మోహన్‌రాజు

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి
ఎంఎ బేబికి చిరు సత్కారం

ప్రజాశక్తి - క్యాంపస్

సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ తిరుపతికి వచ్చిన సందర్భంగా విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ డా. ఎన్. విశ్వనాథరెడ్డి, ఎస్.వి డిజిటల్స్ ఛైర్మన్ మోహన్ రాజు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో వారు గౌరవప్రదంగా ఆహ్వానించి, చిరు సత్కారం చేశారు. సమాజంలో విద్య, సేవా కార్యక్రమాలు, ప్రగతిశీల ఆలోచనలు కలిగిన ప్రముఖులను కలవడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. కామ్రేడ్ బేబీ తమ ఆశయాలను వివరిస్తూ, యువతకు ప్రేరణ కలిగించేలా ప్రసంగించారు.

సమస్యలు పరిష్కరించండి..

- 12న డీఈవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన
- ముందస్తు నోటీసు అందజేత

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: విద్యాశాఖ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12వ తేదీ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయనున్నట్లు యుటిఎఫ్ జిల్లా శాఖ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్‌కు యూటీఎఫ్ జిల్లా నాయకులు ముందస్తు నోటీసు అందించారు. పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ, ఏ విధమైన స్పష్టమైన జీవోలు లేకుండానే రోజుకో ఆలోచనతో జరుగు తున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. వారం వారం గుర్తింపు ఉపాధ్యాయ సంఘాలతో నిర్వ హిస్తున్న సమావేశాల్లో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా అవి అపరిష్కృతంగా వున్నాయని, ఉపాధ్యాయుల్లో చెలరేగుతున్న ఆందోళన నేపథ్యం లో ముఖ్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన సమస్యలు, బదిలీలకు సంబంధించిన సమస్యలు, పలు ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిష్కారం లభించలదన్నారు. ఉపాధ్యాయుల ఆందోళన గమనించి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నా మన్నారు. మొదట నోటీసును జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్‌కి, అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బి వరలక్ష్మికి ముందస్తు నిరసన నోటీసు అందించారు. అనంతరం చిత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఇందిరను జిల్లా యుటిఎఫ్ శాఖ పక్షాన కలిసి విద్యాశాఖ అభివృద్ధికి ఒకరికొకరు సహకారం అందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సోమశేఖర నాయుడు, ఎస్ మణిగండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు కె రెడ్డప్ప నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌పి బాషా, జిల్లా కార్యదర్శులు డి ఏకాంబరం, ఎం పార్థసారథి, సర్దార్, సురేష్ బాబు, చిరంజీవి, శేషాద్రి పాల్గొన్నారు.



జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్‌కు ముందస్తు నిరసన నోటీసు అందిస్తున్న టియుఎఫ్ నాయకులు

క్రీడాకారులకు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ :

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, చిత్తూరు సమ్మర్ క్యాంపు నిర్వహించే క్యాంపు ఇంచార్జ్ లకు క్రీడా పరికరాలు అందించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, చిత్తూరులో సమ్మర్ క్యాంపు నిర్వహించే క్యాంపు ఇన్‌చార్జిలకు (48 సమ్మర్ క్యాంపు లకు) పి.డి, పి.ఇ.టి, సీనియర్ ప్లేయర్ లకు వారి వారి క్రీడలకు సంబంధించి ప్రతి క్యాంపునకు రూ.5500 విలువగల క్రీడా పరికరాలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అందించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెంగల్ రాయనాయుడు , బాస్కెట్ బాల్ అసోసియేషన్ అఫ్ ఇండియా కోశాధికారి జయప్రకాశ్ , చిత్తూరు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్, క్రీడా శిక్షకులు, సీనియర్ వ్యాయమ సంచాలకులు, సీనియర్ క్రీడాకారులు, డియస్ఎ అధికారి పాల్గొన్నారు.

విద్యా వ్యాపారం షురూ!

- ప్రభుత్వ నిబంధనలు గాలికి..
- యథేచ్ఛగా ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యను వ్యాపారంగా మార్చుకున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు 2025 -26 విద్యా వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలిన కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారం వ్యవహరిస్తూ అడ్మిషన్ ఫీజులు, పుస్తకాలు, అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి.

చిత్తూరు జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు 17, ప్రైవేటు విద్యాసంస్థలు 55కు పైగా ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ల పేరుతో ఇంటింటా ప్రచారం చేస్తూ తమ పాఠశాలల్లోనే చేర్పించాలంటూ ఊదరగొడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను హేళన చేస్తూ తమ పాఠశాలలోనే అధ్యాధునిక విద్య అందుతుందంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అందినంత దోచుకునే ప్రయత్నాల్లో తమ పాఠశాలలో విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేసి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాయి.

నిబంధనలు గాలికి

ప్రతి కార్పొరేట్ ,ప్రైవేటు విద్యాసంస్థ ముందు తాము వసూలు చేసే ఫీజుల వివరాలు, రవాణా చార్జీలు డిస్‌లప్లే బోర్డులో పెట్టాల్సి ఉంటుంది. జిల్లాలోని ఏ ప్రైవేటు విద్యా సంస్థ ముందు ఇలాంటి బోర్డులేవి కనిపించవు. నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులు ఉండవు. ఏ ప్రైవేట్ విద్యాసంస్థ తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు నెలకు రూ.15 వేలకు మించి జీతాలు ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేలు, లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రం తక్కువ జీతాలు ఇస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయి.

స్టేషనరీ పేరుతో వేలల్లో

ప్రతి విద్యా సంవత్సరం స్టేషనరీ పేరుతో కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు లక్షల రూపాయల్లో దండుకుంటున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో



ఎలాంటి నోటు పుస్తకాలు, అచ్చు పుస్తకాలు, విక్రయించరాదనే నిబంధనలు ఉన్న ఎక్కడా పాటించడం లేదు. ఇష్టానుసారం పుస్తకాలు, యూనిఫా మ్ ఇతర స్టేషనరీ పేరుతో దోచుకుంటున్న ఈ విద్యాసంస్థలను ప్రశ్నించే నాథుడే కరువయ్యారు. కట్టడి చేయాల్సిన ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిం చడంతో వీరి దోపిడీకి విద్యార్థుల తల్లిదండ్రులు బలైపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీనుండి రక్షించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

భూగర్భ జలాల పెంపుకు చర్యలు చేపట్టాలి

మండల అధికారులకు కలెక్టరు ఆదేశం

ప్రజాశక్తి -గుడిపల్లి : భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని మండల అధికారులను కలెక్టరు సుమిత్‌కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలపై గుడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుడిపల్లి మండలంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన చోట బోర్లు వేసేందుకు వున్న అవకాశాలను పరిశీలించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను, ఎంపీడీఓను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలు నీటి మట్టానికి సంబంధించి గుడిపల్లి మండలం చివరి స్థానంలో వుందని, ఇందుకు శాశ్వత పరిష్కారం కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో చెరువులను బలోపేతం చేయడం, పూడిక తీత పనులు చేపట్టడం, చెరువులు అను సంధానం పనుల చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఎంపిడిఓ ఇరిగేషన్ అధికారులు, ఏపిఓ కలిసి సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రైనేజీలకు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపా లన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా చెరువులను నింపే విషయాన్ని పరిశీలించాలని రైతులు కోరగా హెచ్ఎన్ఎస్ఎస్, ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తా మని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ డీఈ పురుషోత్తం, ఎంపిడిఓ రాధాకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మండల నాయకులు బాబు నాయుడు , బేటప్ప నాయుడు, హేమాంబర్, చంద్ర పాల్గొన్నారు



ఎంపిడివో, మండల నాయకులు, ఎమ్మెల్సీతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

పొంచి వున్న ప్రమాదం!

- పట్టించుకోరా?
- స్థానికుల ఆవేదన

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: రోడ్డు పక్కనే తాగునీటి పైపులైనుకు తీసిన గోతిని పూడ్చకుండా అలాగే వదిలివేయడంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు పట్టించు కోకపోవడంతో తాము నిత్యం ప్రమాద భరితంగా వున్న దారిలో గుండెలు అరచేతిలో పెట్టుకుని వెళ్లి రావాల్సి వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా? అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో తాగునీరు పైపు లైను కోసం తీసిన గుంతను అలాగే వదిలివేశారు. దీనిపై స్థానికుల్ని ప్రశ్నించగా రెండు నెలల క్రితం తాగునీటి పైపులు మరమ్మతుకు గురవడంతో మరమ్మతులు చేపట్టేందుకు గోతి తీశారని గోతిని మూయడం మరిచిపోయి అలానే వదిలేశారని తెలిపారు. ఈ గొయ్యి కారణం గా పలువురు వాహన దారులు పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని ప్రమాదకరం లో వున్నా అధికారులు దీన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏవైనా ప్రమాదాలు చోటు చేసుకోకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి గోతిని మూసి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా మారిన పైపు లైను మరమ్మతుల కోసం తవ్విన గోతి

పోలీసుల స్పెషల్ డ్రైవ్

- లాడ్జిలు, హోటళ్ల తనిఖీ
- జరిమానా విధింపు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉధృతం నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలోని ప్రైవేట్ హోటళ్లు, లాడ్జిలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. 314 మంది అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు.

గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో జిల్లా అంతటా ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జీల తనిఖీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికల గుర్తింపును జిల్లా పోలీసు యంత్రాంగం తనిఖీ చేసింది. స్వయంగా స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ లను ఎస్‌పి మణికంఠ చందోలు తనిఖీ చేశారు.

ఈ స్పెషల్ డ్రైవ్ లో జిల్లా అంతటా 1,761 వాహనాలు తనిఖీ చేసి 101 ఎంవి కేసులు నమోదు చేసి



చిత్తూరు బస్టాండులో తనిఖీ చేస్తున్న జిల్లా పోలీసులు

2,7,295 రూపాయల జరిమానా విధించారు. ఈ జరిమానాలో బాగంగా మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురు, బహిరంగ మద్యపానం తాగిన ఐదుగురిపై మొత్తం 9 కేసులు నమోదు చేశారు. ఎటువంటి సరైన పత్రాలు లేకుండా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది.చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 100 టెట్రా ప్యాకెట్లు (90 ఎంఎల్) విలువ రూ. 3,500 విలువ చేస్తుందని, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన బిల్లులు లేకుండా 10 వేల లీటర్లు రవాణా చేస్తున్న ఒక డీజిల్ ట్యాంకర్‌ను స్వాదీనం చేసుకున్నారు. జిల్లా అంతటా 55 లాడ్జిలలో 325 గదులను తనిఖీలు చేశారు.9 బస్టాండ్‌లు, 4 రైల్వేస్టేషన్‌లను తనిఖీలో బాగంగా 314 మంది అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. దేశంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో, ఏవైనా అనూహ్య ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాం. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, స్థలాలపై తనిఖీలు చేయడం ద్వారా ప్రజలలో భద్రతా భావన పెంచడమే తమ లక్ష్యం అని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

తిరుమల కొండపై తనిఖీలు

తిరుమల: దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమల భద్రతను ప్రభుత్వం పటిష్ఠ చేసింది. శుక్రవారం నిత్యం రద్దీగా ఉండే తిరుమలలో అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ ముందుస్తు చర్యలు చేపట్టింది. పెహల్గాం దాడుల అనంతరం భద్రత బలగాలు, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాయి. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో తిరుమల భద్రతపై ప్రత్యేక దష్టి సారించారు. తిరుమల గిరుల్లోభద్రతా దళాలు నిరంతరంగా గస్తీ చేస్తున్నారు. పోలీసులు, విజిలెన్స్, భద్రత బలగాలు సంయుక్తంగా ఏరియా డామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర నిఘా వర్గాల సూచనలు మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తిరుమల డీఎస్పీ విజయ శేఖర్ తెలిపారు. దేశంలో ముఖ్యమైన ప్రాంతాల్లో జాబితాలో తిరుమల ఉండటంతో డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు తిరుమలలో ఏరియా డామినేషన్ గస్తీ చేశామన్నారు.ఈ గస్తీను నిరంతరంగా కొనసాగి స్తామన్నారు. ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్,పోలీసులు కలిపి నాలుగు బందాలుగా 138 మంది తనిఖీలు చేస్తున్నామన్నారు.

రెండవ జాతీయ లోక్ అదాలత్ వాయిదా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీ జిల్లా లో నిర్వహించాల్సిన రెండవ జాతీయ లోక్ అదాలత్ జూలై 5 వ తేదీకి వాయిదా వేశారని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని చిత్తూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ ఎంఎస్ భారతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, పోలీస్, ప్రీ లిటిగెషన్ కేసులు, ఎక్సైజ్, చిట్ ఫండ్ కేసులు, లేబర్ కేసులు తదితర అంశాలకు సంబంధించి మరిన్ని సమస్యలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

షార్జాలో చిక్కుకున్న యువకునికి విముక్తి

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ మరోసారి మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న థామస్‌కు చిత్తూరు తేనె బండ దగ్గర చెర్లోపల్లె కి చెందిన నీలవర్మ అనే వ్యక్తి మూడు నెలల క్రితం ఏజెంట్లు మోసంతో షార్జాకు వెళ్లి అక్కడ చిక్కుకున్నాడని . తన పనికి తగ్గ జీతం ఇవ్వలేదని అతని తండ్రి మణి, తల్లి సుశీల ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తన బిడ్డను కాపాడాలని తిరిగి భారతదేశానికి రప్పించాలని వేడుకున్నారు. వారి తల్లి తండ్రి మాటల్లో... తన కుమారుడు రెండు నెలల క్రితం ఏసీ మెకానికల్ గా విదేశాల్లోని షార్జాలో పనికి చేరాడు. జీతం కూడా మాట్లాడుకున్నారు. అక్కడ అబ్బాయికి ఏసి మెకానికల్ పని కాకుండా లేబర్ పనులు చేయిస్తున్నాడు..అతని దగ్గర పాస్ పోర్ట్ తీసుకొని పెట్టుకున్నారు. అతను లేబర్ పని చేయడం ఇష్టం లేక ఇంట్లో తల్లిదండ్రులకి తెలిపాడు. తమ కుమారుడు తిరిగి దేశానికి వస్తాడు అన్న అనుమానంతో రోజు మానసిక ఆవేదనతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో చలించిన ఎమ్మెల్యే షార్జాలో ఉన్న ఇండియన్ అంబాసిడర్ సెక్రెటరీ తో ఫోన్లో సంప్రదించి పూర్తి వివరాలు చెప్పారు. తన నియోజకవర్గం తన జిల్లాకు చెందిన నీలవర్మను క్షేమంగా ఇండియా పంపాలని కోరారు. దీనికి స్పందించిన ఇండియన్ ఎంబాజిరేరీ సెక్రెటరీ నీలవర్మకు సంబంధించిన అతని పని చేసే కంపెనీ వివరాలు పంపాలని, క్షేమంగా ఇండియా పంపుతామని హామీ ఇచ్చారు. తన కార్యదర్శి చంద్రశేఖర్‌ని నీలవర్మ గురించిన పూర్తి వివరాలు ఇండియన్ అంబాసిడర్ కి పంపాలని ఆదేశించారు. ఈ విషయం 'నేను చూసుకుంటా' అని గట్టిగా హామీ ఇవ్వడంతో సంతోషంగా వ్యక్తం చేశారు. మండలంలో బైపాస్ సర్జరీ చేసుకున్న ఓ నిరుపేద తమ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కావాలని కోరగా వారికి నిధులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, జిల్లా నాయకుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు రుద్రప్ప నాయుడు, భాస్కర్ నాయుడు , మండల నాయకులు పైనేని మురళి, కే యం రవి, సిద్దయ్య శెట్టి, బాబు నాయుడు , కటికిపల్లి శేఖర్ పాల్గొన్నారు.



ఫోను ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బాల్య వివాహాలు నేరం

ప్రజాశక్తి -యాదమరి : కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే అనర్థాలపై సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ కిశోర బాలికలకు వివరించారు. శుక్రవారం కిశోరి బాల వికాసంలో భాగంగా యాదమరి మండలంలోని కోనపల్లిలో కిశోర బాలికల గ్రూపుల ఏర్పాటు, వారి లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిహెచ్‌ఓ లక్ష్మీ నారాయణ మాట్లాడు తూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు వస్తాయన్నారు. మొదట పరిపక్వత లేని శిశువుకు జన్మనివ్వడం, కాన్పు సమయంలో తల్లి మృతి చెందడం వంటివి జరుగుతాయన్నారు. యుక్త వయసులో అనేక ప్రలోభాలకు లోనై బాలికలు బాల్యవివాహాలు చేసుకుంటు న్నారని అనంతరం వారి జీవితం మొత్తం అంధకారం అవుతోందని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అన్నారు. ఐసిడిఎస్ సూపరువైజరు లలిత మాట్లాడుతూ యుక్త వయసులో బాలికలు తాము ఉన్నత లక్ష్యాల వైపు వెళ్లాలని ఒక లక్ష్యం నిర్దేశించుకుని అటుగా పయనించినప్పుడే ఈ ప్రలో భాలకు లోను కాకుండా ఉంటారన్నారు. వారి లక్ష్యాలను సాధించినప్పుడు మంచి కీర్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త విజయ కుమారి, అంగన్‌వాడీ వర్కర్ ప్రేమల, ఆశా కార్యకర్త కుమారి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిహెచ్‌వో లక్ష్మీనారాయణ



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిడిఓ పురుషోత్తం

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో

ప్రజాశక్తి -వెదురుకుప్పం: జిడి నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్‌ని శుక్రవారం ఎస్ఆర్ పురం మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా ఆయనను వెదురుకుప్పం మండలం ఎంపీడీవో పురుషోత్తం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఎంపీడీవో పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందించి సత్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ కుంభాభిషేక ఉత్సవాల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు రూరల్ మండలం అలుకూరపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ భజన మందిరం మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టిడిపి నాయకులు చంద్రప్రకాష్, జయచంద్ర నాయుడు, నీలకంఠ నాయుడు, సుబ్బానాయుడు, గిరి పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' జాబితా సరిచూసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దపంజాణి: ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ జాబితా రైతులు సచివాలయంలో సంప్రదించుకోవాలని కోలేరు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో రైతులకు సంబంధించిన సుమారు 1100 ఖాతాలు వుండగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన 773 మంది రైతుల ఖాతాలు, వారి వివరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాబితాలో పేర్లు నమోదైన రైతులు 1బీ, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ను సచివాలయంలో వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గురునాథ్ వద్ద అందజేసి పరిశీలన ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. 773 మంది రైతులకు సంబంధించిన పరిశీలన ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత రైతులు ఈకేవైసీ కూడా చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: జిడి నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ థామస్ శుక్రవారం గ్రీవెన్స్‌డే నిర్వహించి ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని కొండేపల్లి పంచాయతీ సిమెంట్ రోడ్డును, కొండేపల్లి గ్రామం వద్ద టిడిపి జెండాను ఎమ్మెల్యే ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఇండోర్ క్రికెట్ కోర్టును, అనంతరం పెదకలపల్లి హైస్కూల్లో మీటింగ్ స్టేజిని ప్రారంభించారు. తర్వాత గ్రీవెన్స్ డే లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పోలి నాయుడుపల్లి గ్రామంలో వైసిపి యువనేత రాజేష్ నాయుడు, మధు నాయుడులు ఎమ్మెల్యే థామస్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ లోకేష్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఏపిఓ ఏపిఎం శ్రీనివాసులు, వెటర్నరీ డాక్టర్ నాగాంజనేయులు, జనసేన ఇన్‌ఛార్జ్ యుగంధర్, టిడిపి నాయకులు కృష్ణమ నాయుడు, స్వామి దాస్, శ్రీధర్ యాదవ్, శిల్ప, దేవసుందరం, ఉమేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, రుషేందర్ రెడ్డి, మునిరాజ యాదవ్, దేవరాజులు రెడ్డి, జ్యోతి యాదవ్, నిరంజులురెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ సీఈఓగా రామరాజు



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల సహకార సంఘం సీఈవోగా రామరాజు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సీఈఓ గా పనిచేసిన చంద్రశేఖర్ రామసముద్రం మండల సీఈవోగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల సహకార సంఘం సీఈఓ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రామరాజు మాట్లాడుతూ తాను గతంలో గ్రామసముద్రం మండల సీఈవోగా పనిచేస్తూ బదిలీపై మండలానికి వచ్చానని, సహ కార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులు వ్యవసాయ అవసరాలకు బంగారంపై రుణ సదుపాయం కూడా కలదని బంగారు రుణాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు, రైతులు సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ వెరమేష్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఈ రెడ్డెప్ప పాల్గొన్నారు.

బాల్య వివాహాల దుష్ప్రభావాలపై అవగాహన

ప్రజాశక్తి- పెద్దపంజాణి: సమాజంలో జరిగే బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై మండలంలోని రాయలపేట 1 అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రులకు ఏఎస్ఎం సుగుణ శుక్రవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను చేస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలు తెలిపారు. బాలికలు మానసికంగా దృఢంగా ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, కిశోర బాలికలు రుతుస్రావం, పరిశుభ్రత, లైంగిక విద్య పట్ల బాలికలకు అవగాహన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ సుందర, సూపర్వైజర్ శారద,అంగన్వాడీ కార్యకర్త రెడ్డమ్మ, ఆశా వర్కర్ సుబ్బమ్మ, అంగన్వాడీ పరిధిలోని కిశోర బాలికలు పాల్గొన్నారు.



ఎస్ఆర్ పురం: కిశోర బాలికలు రుతు చక్రంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై , ఆ సమయంలో ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. వివి పురం అంగన్వాడీ కేంద్రం కార్యకర్త విజయ ఆధ్వర్యంలో కిశోర బాలికల కిశోర్ వికాసం పై వేసవి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌమార బాలికలలో రుతు స్రావంలో ఉన్న అపోహలను తొలగించడానికి సలహాలను అందించారు. రుతు చక్రం గురించి వివరిస్తూ బాలికల ఆరోగ్యానికి భవిష్యత్తులో పెద్దయ్యాక పిల్లలను కనడానికి ఎంత ముఖ్యమో వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, మహిళ పోలీస్ శోభారాణి , సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో అన్నదానం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంబవల్లిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ గౌరి ఆధ్వర్యంలో గర్భిణులను పరీక్షించి, వైద్య సేవలు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణులు అందరికి రక్త పరీక్షలు చేసి కావలసిన మందులు అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ కేసీపిడి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి రెడ్ క్రాస్ అధ్యక్షులు ఉచితంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు రెడ్ క్రాస్ ఇన్‌ఛార్జ్ పాపి రెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించొద్దు..

ధనుంజయరెడ్డి ఇంటిపై సోదాలకు నిరసనగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే నని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కరకుంట్ల జయరాజ్ అన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ధనంజయరెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ చిత్తూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట పాత్రికేయులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పలు పత్రికా కార్యాలయాలు, పాత్రికేయులపై అటు అధికారులు, ఇటు పలువురు ప్రజాప్రతినిధులు దాడులకు దిగడం తగదన్నారు. పాత్రికేయులకు పూర్తిగా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా కార్యాలయాలు, పాత్రికేయులపై జరుగుతున్న దాడులు, సోదాల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఇకపై అలా జరగకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు



చిత్తూరు ఆర్‌డివో శ్రీనివాసులుకు వినతిపత్రం అందిస్తున్న పాత్రికేయులు

కవరకుంట్ల జయరాజ్, జిల్లా అధ్యక్షులు బి ప్రకాష్, జిల్లా కోశాధికారి పట్నం కృపానందరెడ్డి, సంయుక్త కార్యదర్శి యాదవేంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు గంధోడి హరిప్రసాద్, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ కేశవులు, బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శులు, కుబేంద్ర, ఉమాశంకర్, కార్యనిర్వహక కార్యదర్శి విజయ్ కుమార్, పాత్రికేయులు మురళి, గిరిజన జయభేరి ఎడిటర్ ఈ రఘురాం, దాము పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: ఓ ప్రముఖ దినపత్రిక ఎడిటర్ ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించడం రాష్ట్రవ్యాప్తంగా పత్రిక ప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టడం, పత్రికా స్వేచ్ఛను హరించడమేనని పాత్రికేయులు అన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీమళ్లీ పునరావృతం కాకుండా గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలంలో ఎంపీడీవో కార్యాలయ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టేరి దేవరాజులు , గౌరవ సలహాదారులు కే యం ప్రేమ్ చంద్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ గౌరవ సలహాదారులు మునికృష్ణ, కమిటీ సభ్యులు బాలాజీ లతో కలిసి చిత్తూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ శాఖ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎస్ఆర్ పురం బృందం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు.



ఎస్ఆర్ పురంలో



వధూవరులను అభినందిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

సర్పంచ్ కుమార్తె పెళ్లిలో మాజీ డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని ఎల్లాపల్లి గ్రామ సర్పంచ్ ఎలిజిబెత్, యేసు రత్నం దంపతుల కుమార్తె వివాహ వేడుకలకు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులు వీణ, ప్రశాంత్ లను శాలువతో శుక్రవారం సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబోదరపల్లి బాబురెడ్డి, వెంకటేష్, అమ్ములు, వేల్కూరు కుట్టి, తూగుండ్రం, సర్పంచ్ శ్రీ బాబు, సర్పంచ్ సెల్వి రాజా, వైసిసి నాయకులు చిట్టిబాబు మొదలి, పుష్పరాజ్, కేశవులు, మణి పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న అధికారులు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం పట్టణం పాతపేటలో వెలసిన ప్రసన్న తిరుపతి గంగమాంబ వారిని శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారి జాతర చాటింపు ముగిసిన అనంతరం తొలిసారిగా కుప్పం విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్సీ తో కలిసి ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు రవిచంద్రబాబు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్సీ, కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వ్యాపార రుణాల మంజూరుకు కృషి

చిరు తిండ్ల దుకాణం పరిశీలనలో డిఆర్‌డిఎ పీడీ

ప్రజాశక్తి -పలమనేరు: చిరు వ్యాపాన రుణాల మంజూరుకు కృషి చేస్తానని డిఆర్‌డిఎ పీడీ శ్రీదేవి పేర్కొన్నారు. పలమనేరు గాంధీ నగర్‌లో ఈశ్వరకు చెందిన చిరుతిండ్లు తయారీ యూనిట్‌ను గురువారం ఆమె సందర్శించారు. గాంధీ నగర్ చెందిన ఈశ్వర్ తన సొంత నివాసంలోనే వివిధ రకాల అప్పడాలు, నిప్పట్లు, మురుకులు, పిండి, వేరుశనగ గింజలు, తదితరాలు ఎక్కువ మొత్తంలో తయారుచేసి ప్యాక్ చేసి పలమనేరు నియోజకవర్గ పరిధిలోని దుకాణాలకు సప్లై చేస్తున్నాని తెలిపాడు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నాని పేర్కొన్నాడు. ఈశ్వరు, అతని సహాయకులు తయారు చేసే చిరుతిండ్లు విధానం, వాడే నూనెలు,



దుకాణాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ పీడీ

పదార్థాలు, వాటికి అయ్యే ఖర్చును, వారు విక్రయించే రేట్లను డిఆర్‌డిఎ పీడీ అడిగి తెలుసు కున్నారు. ఈశ్వర్ లాగా దాదాపు 20 కుటుం బాలు చిరు తిండ్లు తయారు చేసి చిన్న చిన్న దుకాణాలకు సరఫరా చేస్తున్నారని వారంద రికీ అర్హత ఆధారంగా బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యాపార రుణాలు మంజూరుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బీసీ నాయకుడు పూసల రవి పాల్గొన్నారు.

సీఎం రుణం ఎప్పటికీ తీర్చుకోలేము

- అతిథి అధ్యాపకుల సంఘం అధ్యక్షులు కుమార్

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు ముఖ్యమంత్రి చంద్రబాబు రుణం ఎన్నటికీ తీర్చుకోలేమంటూ భావోద్వేగాన్ని వ్యక్తం చేస్తూ, అతిథి అధ్యాపకుల దశాబ్ద కాలం నాటి కళలను నిజం చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సమక్షంలో పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ పదివేల రూపాయల వేతనానికి అతిథి



అధ్యాపకులుగా పనిచేస్తూ, చాలీచాలని జీవితంతో దశాబ్ద కాలంగా జీవితాన్ని వెళ్లబుచ్చినట్టు తెలిపారు. అతిథి అధ్యాపకుల అవస్థలను గుర్తించి వారి వేతనాన్ని 10 వేల నుండి 27 వేల రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన నాయకులు, అతిథి అధ్యయకుల సంఘం అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, రామన్, హరీష్, బాలు సురేంద్ర, గాయత్రి, అంజి, సుజాత, భార్గవి, రాజేష్, మోహన పాల్గొన్నారు.

రైతులు డిజిటల్ వైపు అడుగులు వేయాలి: ఎంఏవో

ప్రజాశక్తి -పూతలపట్టు: రైతులు ప్రస్తుత సమాజ పరిస్థితు లకు అనుగుణంగా డిజిటల్ వైపు అడుగులు వేయాలని మండ ల వ్యవసాయ అధికారిణి మధుర వాణి అన్నారు. స్కిల్ ఆఫ్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం వేపనపల్లి గ్రామ పంచాయతీ రైతు సేవా కేంద్రంలో పంటల సాగులో ఆధునిక టెక్నాలజీపై అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ ద్వారా పంటల సాగులో రైతులకు ఉపయోగ పడే యాప్‌ల గురించి సమగ్రంగా వివరించారు. వ్యవసాయ ఛానల్స్ , పాడిపంటలు, తెలుగు బడి, రైతు నేస్తం, యూట్యూబ్ వంటి ఛానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతిలో తెలుసు కోవ చ్చని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపు ల ఎరువులు, రసాయని క పదార్థాలు కొనుగో లు చేయడం వివరించారు. రైతులకు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వ్యవసాయ మెలకు వలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

సందర్భంగా వ్యవసాయ సంచాలకులు గీత మాట్లాడుతూ రైతులకు స్మార్ట్ ఫోన్ల వినియోగం తోపాటు ఇందులో నూతన వ్యవసాయ పద్ధతులు మార్కెటింగ్ ధరలు ఏ ఏ పంటలకు ఏ ఔషధాలు వాడాలి? క్రిమిసంహారక మందులు, ఎరువులు అన్ని విషయాలు తెలుసుకోవచ్చని అందుకే ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులపై శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమం నిర్వ హిస్తున్నామని రైతులు దీన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ ఆఫ్ చిత్తూరు మాస్టర్ ట్రైనర్ కే చంద్రశేఖర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

గంగవరం: గంగవరం మండలం వేలుమై పంచాయతీలో స్మార్ట్ టెక్నాలజీ పై రైతులకు మండ ల వ్యవసాయ అధికారిని సరిత శుక్రవారం అవగాహన కలిగిం చారు. ఈ



గంగవరంలో

గర్భిణులకు హెచ్‌ఐవి పరీక్షలు చేయాలి

జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కోటిరెడ్డి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గర్భిణులకు హెచ్‌ఐవి పరీక్షలు చేపట్టాలని జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిటిఎస్ కౌన్సిల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి పరీక్షలు ప్రతి ఒక్కరికి చేపట్టాలని, ఆసుపత్రి కేంద్రానికి వచ్చిన గర్భిణులకు హెచ్‌ఐవి పరీక్షలు చేసి వారి నివేదికను వారి వ్యక్తిగత రికార్డుల్లో నమోదు ఎచేస్తే ఇతర ఆస్పత్రులకు వెళ్లినప్పుడు వారి జబ్బులు ఇతర వైద్యులకు అర్థమవుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో ఐసిటిఎస్‌సి కౌన్సిలర్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ జయచంద్ర, భువన పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి

కార్వేటినగరం: బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం వేసవి సెలవులు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీవో మాట్లాడుతూ బాల్యవివాహాలను ఆరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం అంగన్వాడీ సిబ్బంది పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకులు ఇందిరా, శామిని, ఇహిళా పోలీసులు, అంగన్వాడీ సిబ్బంది. ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ కార్యక్రమం మహతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ చందర్ గర్భిణులకు అవగాహన కల్పి స్తూ బాల్య వివాహాలు ,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు. సకాలంలో వైద్య పరీక్షలు చేసుకుని పోషకాహారం తీసుకుంటూ రక్తహీనతను నివారించుకోవాలన్నారు. ప్రభుత్వాసు పత్రిలో కాన్పులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి, డాక్టర్ శాలిని, సూపరువైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వీర జవానుకు నివాళులు

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : దేశభద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర జవానుకు జనసేన కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుడు మురళి నాయక్ పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, వీర జవాను ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మరిచిపోలేమన్నారు.

బంగారుపాళ్యం: అమరవీరుడుకి జోహార్లు ఆశ్రయ నివాళులు అర్పించే కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో కార్గిల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మురళి నాయక్ చిత్రపటాన్ని కార్గిల్ స్థూపం వద్ద ఏర్పాటు చేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉరుసుకు రండి..

ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజాశక్తి-పలమనేరు: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని హజరత్ బిస్మిల్లా షాఖాదరి 60వ ఉరుసు మహోత్సవా నికి విచ్చేయాలని నిర్వాహకులు శుక్రవారం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలసి ఆహ్వానించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయనను కలిసి సన్మానించిన దర్గా కమిటీ సభ్యులు శుక్రవారం రాత్రి గంధం మెరవిని, 10వ తేదీ ఖవ్వాలి కార్యక్రమాలకు విచ్చేయాలని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు అజ్గర్, షబ్బీర్, సిద్ధూ, ఖాదర్, ఆజాద్, అబ్బు, రియాజ్ పాల్గొన్నారు.

సీఎంగా చంద్రబాబు ఉంటేనే కంపెనీలు క్యూ: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటే రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటుకు క్యూ కడతాయని.. ఉపాధి, ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు పేరు ఒక బ్రాండ్ అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. నగరంలో మిట్టూరు లోని కుట్టి కోచింగ్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన డీఎస్సీ మెటీరియల్ పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరులో డీఎస్సీ అభ్యర్థులకు ఉపయోగ కరంగా ఉండాలనే ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి విన్నవించి చిత్తూరులో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేశారన్నారు. సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కుట్టి కోచింగ్ సెంటర్ ద్వారా అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని యువతకు మెరుగైన



డిఎస్‌సి మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ చేస్తున్న కృషి ఫలితంగా భారీగా కంపెనీలు వస్తున్నాయని, శ్రీ సిటీలో ఎల్జీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారని, భవిష్యత్తులో చిత్తూరు జిల్లా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చంద్ర ప్రకాష్, చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, కుట్టి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: సేంద్రియ వ్యవసాయంలోని పద్ధతులతో వ్యవసాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధించి మండలంలోని గంగినాయపల్లి పంచాయతీ రైతులు గంగోజమ్మ, సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వేరుశనగ పండించిన రైతు శివకుమార్‌కు ఉత్తమ రైతులుగా యల్‌వన్ మగ్బుల్ జాన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. వారికి కండువా కప్పి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిఆర్‌పి సుకన్య, నిర్మల మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంలో కిచెన్ గార్డెన్



పద్ధతి వివిధ రకాల పంటలు సాగు చేసి తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, పంటలో అధిక దిగుబడి సొంత ఎరువులతో ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. పంటను పర్యవేసించి తగిన కాషాయం తయారు చేసి పిచికారీ చేయాల్సి విధానాన్ని తెలుపుతామన్నారు. గ్రామంలో వ్యవసాయ గురించిన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ వన్ మాగ్బుల్ జాన్, సీఆర్‌పిలు, వివో లీడర్లు, మహిళా రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు బాధ్యతగా పరిష్కరించండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్యలను అధికారులు బాధ్యతగా పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరులోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో నిర్వహిం చిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్ర మంలో భాగంగా ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలతో కార్యక్రమానికి విచ్చేసి వినతుల సమర్పించిన ప్రజలతో మాట్లాడి వారి సమస్య లను అడిగి తెలుసు కున్నారు. పలు సమస్యలపై అక్కడి కక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 66 వినతులు, ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డాక్టరు లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, నగరపాలక, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, డివిజన్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పీఎం ఎస్ఎంఎస్ కార్యక్రమంలో భాగంగా 60 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, మాత్రలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రదీప్ కుమార్ రెడ్డి, జయసింహ తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ అమర్నాథ్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

అదుపుతప్పి లారీ బోల్తా

తృటిలో తప్పిన ప్రమాదం



అదుపు తప్పి బోల్తా పడిన లారీ

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం : అదుపు తప్పి లారీ బోల్తా పడిన ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ముప్పు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న సంఘటన మండలం లో శుక్రవారం చోటు చేసుకుంది. గంగాధర చెన్నై నుండి బెంగళూరుకు వెళుతున్న లారీ ఎస్ఆర్‌పురం మండలంలోని వివిపురం గ్రామ పంచాయతీ, చిత్తూరు– పుత్తూరు జాతీయ రహదారి గంగమ్మ గుడి ఒడ్డుపల్లి మార్గ మధ్యంలో అదుపు తప్పి రోడ్డు పక్కన వంకలో బోల్తా పడింది. శుక్రవారం ఉదయం సుమారు నాలుగు గంటల సమయం లో ఈ ప్రమాదం సంభవించింది. డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

తాగి వాహనాలు నడిపిన వారికి రూ.లక్ష జరిమానా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందికి పదివేలు రూపాయలు చొప్పున లక్ష రూపాయలు జరిమానా విధించారు. వాహన తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పది మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జి కుమారి ఉమాదేవి వాహన దారులు పది మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం లక్ష రూపాయలు జరిమానా విధించారు. 1 సంవత్సరం ఐదు నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 1,585 మందికి సుమారు 1 కోటి 8 లక్షల 52 వేల రూపాయల జరిమానా విధించామని ట్రాఫిక్ ఎస్ఐ నిత్యబాబు తెలిపారు.

మహిళా సాధికారతే లక్ష్యం

డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి

ప్రజాశక్తి -చిత్తూరు(యాదమరి): మహిళా సాధికారత లక్ష్యం గా పనిచేయాలని డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీదేవి పిలుపు నిచ్చారు. శుక్రవారం చిత్తూరు లోని డి ఆర్ డి ఏ సమావేశ మందిరం లో వెలుగు సెర్ప్ ఉద్యోగులైన ఏపిఎంలకు, సిసి లకు ఎస్ హెచ్ జి వార్షిక రుణ, జీవనోపాధుల ప్రణాళిక ను యంసి పి (మైక్రో క్రెడిట్ ప్లాన్) గా మార్చే విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ సి ఈ ఓ ల ఆదేశాల మేరకు గత నెల లో జిల్లా వ్యాప్తంగా ముప్పై ఐదు వేల సంఘాల లోని మూడు లక్షల యాభై వేల మంది సంఘ సభ్యుల వార్షిక రుణ అవసరాలను అప్ ద్వారా గుర్తించామని ఆ సమాచారన్ని వారికి వివిధ సోర్సెస్ ద్వారా రుణాలను వివిధ ఆధాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునే విధంగా సెర్ప్ అభివృద్ధి చేసిన అప్ ద్వారా క్లస్టర్ సీసీ లు ఎస్ హెచ్ జి ల దగ్గర కూర్చొని ఈ ఆర్థిక సంవత్సరానికి సంఘ సభ్యురాలి రుణ అవసరాలు, సంఘ సభ్యుల ఆమోదం తో ప్రతిబించేలా నిబద్ధతతో మూడు వారాలలోపు పూర్తి చేయాలన్నారు. దీనికి సమాంత రంగా ఒన్ ఫ్యామిలీ –ఒన్ ఎంటర్ ప్రేన్యూర్ లో భాగంగా విమెన్ లెడ్ ఎంటర్ ప్రేన్యూర్ రుణాలను బ్యాంకుల ద్వారా మే నెల ఆకరు లోపు పూర్తి చేయాలన్నారు. వెలుగు ద్వారా మండల పరిధి లో చేసే అన్ని కార్యక్రమాలను నిబద్ధత తో చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ బ్యాంక్ జెడ్ యం మోహన్, బ్రాంచ్ మేనేజర్ మురళి కృష్ణ, జిల్లా డిపియం యూ సిబ్బంది రవికుమార్, మధు సుధన్, డి వి సుబ్బారెడ్డి, హరి కృష్ణ, హేమ, జ్యోతి, వివిధ మండలాల ఏపియం లు, సీసీ లు పాల్గొన్నారు.